క్లుప్తంగా

అభివృద్ధికి సహకరించండి



సిరికొండ: అభివృద్ధికి సహకరించాలని మండలంలోని గడ్కొల్ వీడీసీ సభ్యులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మామిడి రాంరెడ్డి, క్యాషియర్ నిమ్మల భాస్కర్, సభ్యులు దీపక్ ఎల్లయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గడీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ రూరల్ ఎస్సై లింబాద్రి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మున్నూరుకాపు గంగాస్థాన్ సంఘ సభ్యులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షులు బాజిరెడ్డి గంగ భాగయ్య, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్, హనుమంత్‌రెడ్డి, నర్సయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ గద్దెపై కూలిన ప్రహరీ



మోపాల్ (నిజామాబాద్‌రూరల్): మండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ గద్దెపై ప్రహరీ కూలిపోయింది. గ్రామంలో సెల్‌ఫోన్ టవర్ కోసం కేటాయించిన స్థలంలో ప్రహరీ నిర్మించారు. ఆ పరిసరాల్లోనే ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేశారు. కొన్నిరోజుల క్రితం ప్రహరీ ట్రాన్స్‌ఫార్మర్ గద్దెపై కూలి ప్రమాదకరంగా మారింది. ప్రస్తుత వర్షాకాలంలో అటుగా వెళ్లే ప్రజలు, మూగ జీవాలకు ఏమైనా ప్రమాదం జరిగే ఆస్కారముంటుంది. రోజులు గడుస్తున్నా కూలిన ప్రహరీని తొలగించలేదని స్థానికులు వెల్లడించారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి



నిజామాబాద్‌నాగారం: యువత తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. డీఎస్ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్‌లో యూత్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో అవకతవకలు, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై చర్చించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్ యువసేన నాయకులు సాగర్, శ్రీను, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బాల సాహితీ పురస్కారానికి ఎంపిక



దారం గంగాధర్

నిజామాబాద్ సిటీ : ప్రముఖ కవి, కథా రచయిత నిజామాబాద్‌కు చెందిన దారం గంగాధర్ పెందోట బాల సాహిత్య పురస్కారం 2022కు ఎంపికైనట్లు తెలంగాణ గాయత్రి ధార్మిక సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర శర్మ ప్రకటనలో తెలిపారు. ఆయన రచించిన 'నాయనమ్మ కథలు' ఈ పురస్కారానికి ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని పలు సాహిత్య సాంస్కృతిక ధార్మిక సేవ సంస్థలకు చెందిన ప్రతినిధులు తొగర్ల సురేష్, కాసర్ల నరేష్ రావు, సాయిబాబు, వీపీ చందన్ రావు తదితరులు దారం గంగాధర్‌ను అభినందించారు.

పార్కుపై ఇంత నిర్లక్ష్యమా..!

- ఆహ్లాదం కోసం వస్తే ఇక్కట్లు
- నీళ్లలోనే చిన్నారుల ఆటలు
- పట్టించుకోని బల్దియా అధికారులు
- మారుతీనగర్‌లో దుస్థితి



పార్క్‌లో శిథిలావస్థకు చేరిన రహదారి



మారుతీనగర్‌లోని పార్క్‌లో నీటిలో ఆడుతున్న చిన్నారులు

నిజామాబాద్‌నాగారం : పిల్లలు ఆడుకోవడానికి ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన పార్కు అధ్వాన్నంగా మారింది. చిన్నపాటి వర్షాలకే వర్షం నీరంతా పార్క్‌లో నిలిచిపోవడంతో ఆ నీటిలోనే చిన్నారులు ఆటలాడుతున్నారు. నగరంలోని మారుతీనగర్‌లో పరిస్థితి ఇది.

రూ. 69 లక్షలతో..

నగరంలోని మారుతీనగర్‌లో 2019లో పార్కు అభివృద్ధికి రూ. 69 లక్షలను కేటాయించి పనులు ప్రారంభించారు. అయితే నాలుగేళ్లు గడుస్తున్నా పనులు పూర్తి కాలేదు. పనుల సాగదీత కొనసాగుతూనే ఉంది. అధికారులు నిర్లక్ష్యంతో.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగా పనులు చేపట్టడంతో పనులు మూడు అడుగుల ముందుకు.. ఆరుడుగుల వెనక్కి వెళ్తున్నాయి. ప్రస్తుతం పార్క్‌లోని వాకింగ్ ట్రాక్ పెచ్చులూడింది. పార్క్‌లో ఎగుడుదిగుడుగా ఉండడంతో వర్షం నీళ్లు చేరి అలాగే ఉండిపోయాయి. ఓపెన్‌జిమ్‌లో కూడా ఫ్లోరింగ్ పెచ్చులూడింది.

కాలనీవాసులకు ఇబ్బందులు..

మారుతీనగర్ కాలనీ ప్రజలు, తమ పిల్లలను తీసుకుని ప్రతినిత్యం సాయంత్రం సమయంలో వస్తుంటారు. అలాగే సెలవు రోజుల్లోనూ తాకిడి ఉంటుంది. పనులు పూర్తి కాకపోవడంతో నానా ఇక్కట్లు పడుతున్నారు. ఆహ్లాదం, ప్రశాంతత కోసం వస్తే ఇక్కడి పరిస్థితి చూసి మనశ్శాంతి కరువుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

మరింత అభివృద్ధి చేయాలి

మారుతీనగర్ పార్క్ చుట్టు పక్కల ప్రజలు, పిల్లలకు చాలా ఉపయోగపడుతుంది. పిల్లలు ఆడుకునే పరికరాల వద్ద చిన్నపాటి వర్షాలకే నీరు నిల్వ ఉంటుంది. పచ్చదనం మరింత పెంచాలి. అధికారులు మరింతగా అభివృద్ధి చేయాలి.

– రమణ, మారుతీనగర్

ఆధ్యాత్మికం

ఘనంగా బోనాల పండగ



నిజామాబాద్ సిటీ: ఆషాడమాసం చివరి ఆదివారం కావటంతో నగరంలో ఎటూ చూసిన బోనాల పండగ సందండి నెలకొంది. కోటగల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండగలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ పాల్గొని బోనం ఎత్తారు. అలాగే గాండ్ల పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండగలో మేయర్ పాల్గొన్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మంచిప్పలో..

మోపాల్ (నిజామాబాద్ రూరల్): మండలంలోని మంచిప్ప శివారు గండి మైసమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో ఊరేగింపు వెళ్లి అమ్మవారికి సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు గండి మైసమ్మ అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇందూరి సిద్దార్థ, ఉప సర్పంచ్ జగదీష్, వీడీసీ అధ్యక్షుడు నవీన్, స్థానికులు గాంధారి శ్రీనివాస్, ముత్యంరెడ్డి, మహేష్, సాయిరెడ్డి,సాయిరాం,వెంకట్రాం,నరేష్ పాల్గొన్నారు.



శివాలయంలో రుద్రహోమం



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి కాశీ విశ్వనాథ ఆలయంలో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు రాజేంద్ర త్రిపాఠి ఆధ్వర్యంలో రుద్రహోమం నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణం, పల్లకీ సేవ కనుల పండువగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు సుహాసిని భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.



పంచాయతీ కార్మికులపై వివక్ష తగదు



పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

డిచ్‌పల్లి: సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. డిచ్‌పల్లిలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం ఆమె మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. పీఆర్సీ అమలు చేసి రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ నాయకుడు జేపీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

20న జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు



నిజామాబాద్ సిటీ: జిల్లా డాన్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పసునూరి వినయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం శ్రీనగర్‌కాలనీలో ఆర్‌కే డాన్స్ స్టూడియోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులతో పాటు తెలంగాణ డాన్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు, కోరియోగ్రాఫర్స్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో నవనీత, ఆదిత్య, ప్రశాంత్, అమృత్, బాబి, తోట ప్రశాంత్, సోను, సాయితేజ, శ్రీకాంత్, చరిత్, గౌరవ సలహాదారులు మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వస్తాం

ఎంపీ అర్వింద్



మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

పెర్కిట్(ఆర్మూర్) : ప్రస్తుతం ఆర్మూర్ అసెంబ్లీతో పాటు రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమైపోయినట్లు కనిపిస్తుందని ఎంపీ అర్వింద్ అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన టిఫిన్ బైటక్ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాషాయ జెండాను ఎగురవేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలో 370 ఆర్టికల్, త్రిపుల్ తలాక్ రద్దుతో పాటు భవ్యమైన రామ మందిర నిర్మాణం జరిగిందన్నారు. అలాగే రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఉమ్మడి పౌరస్మృతి ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. అలాగే తనను ఎంపీగా గెలిపించిన ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా అర్వింద్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి, బీజేపీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పైడి రాకేష్ రెడ్డి, విజయభారతి, జెస్సు అనిల్, కంచెట్టి గంగాధర్ తదితరులు ఉన్నారు.

వన భోజనాల సందడి



జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం వన భోజనాల సందడి నెలకొంది. పడకల్‌లో చెరువు వద్ద కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కుటుంబ సమేతంగా వనాలకు వెళ్లి భోజనాలు చేశారు.

స్పీకర్ హోదాలో రాజకీయ విమర్శలా?



వర్నిలో కేసీఆర్, పోచారం దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రుద్రూర్: ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ స్పీకర్ హోదాలో ఉన్న పోచారం శ్రీనివాసరెడ్డి రాజకీయ విమర్శలు చేయడం సమంజసం కాదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, డీసీసీ డెలిగేట్ యలమంచిలి శ్రీనివాస్‌రావ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం వర్నిలో కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం దిష్టి బొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ బాబా, గంగా ప్రసాద్, కాసుల రోహిత్, చందా దత్తు బానోత రమేష్, కిషన్, సుధాకర్, వినోద్, వాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పునరుద్ధరణ పనులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ పాత చెరువు పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. చెరువులో పూడిక పేరుకుపోవడంతో నీరు కలుషితంగా మారడంతో పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు లిక్కి శంకర్, మురళిధర్ రెడ్డి, మందాపురం సుభాష్ గౌడ్, బెన్కి గంగా మోహన్, లింగా గౌడ్, కామని నరేష్, చిన్న నర్సింలు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

'రోడ్డు వేసే వరకు దీక్షలు చేస్తాం'



రెంజల్(బోధన్): ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1.54 కోట్లతో రెంజల్ నుంచి ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి వరకు బందల్ల రోడ్డు వేసే వరకు దీక్షలు కొనసాగిస్తామని రెంజల్ గ్రామ రైతులు వెల్లడించారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి 19 రోజులకు చేరుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు సరిగా లేకపోవడంతో నాట్లు వేసేందుకు కూలీలు ముందుకు రావడంలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు చుక్కరాజుగౌడ్, కలికల శ్రీనివాస్, లోలపు ఒడ్డెన్న, దేశ్‌పేట్ పోశెట్టి, కొండల్‌వాడి శ్రీను, గౌరాజి మల్లారెడ్డి, అమ్రాది వెంకటి, హన్మాండ్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి ట్రాన్స్‌కో ఉద్యోగుల రాష్ట్రస్థాయి టోర్నీ

- 20వ తేదీ వరకు టోర్నీ నిర్వహణ



టీమ్‌ను అభినందిస్తున్న ఎస్ఈ రవీందర్

నిజామాబాద్‌నాగారం: ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో ట్రాన్సుకో, డిస్కం రాష్ట్ర స్థాయి ఇంటర్ సర్కిల్ పుటాబాల్, క్యారం టోర్నీకి ఏర్పాట్లు చేశారు. ఆదివారం ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రాక్టీసు చేస్తున్న ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టోర్నీ ప్రారంభానికి సీఎండీ గోపాల్‌రావు, జిల్లా ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు బి. వెంకటేశ్వర్‌రావు, గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి హాజరవుతారని తెలిపారు. జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు క్యాప్టన్ ఎపీటీఎస్ సీఐ సురేష్ వ్యవహరించనున్నారు. కార్యక్రమంలో డీఈ ఆపరేషన్ శ్రీనివాస్‌రావు, స్పోర్ట్స్ సెక్రటరీ గంగారం, వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాజశేఖర్, కోశాధికారి సురేష్‌కుమార్, బాలేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఎప్పుడు ఇస్తారు?



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: నగరంలోని నిరుపేదలు అద్దె ఇళ్లల్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని, వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఎప్పుడు ఇస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఆదివారం నగరంలోని 51వ డివిజన్‌లో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద మంజూరు చేసిన నిధులతో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి వదిలేశారని, వెంటనే అర్హులకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. శిథిలావస్థకు చేరకముందే వెంటనే పంపిణీ చేయాలని కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు మఠం పవన్, వంశీ, ప్రకాశ్, సుధాకర్, ఎడ్ల బాలకృష్ణ, రాజు, ఆకాష్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, వినోద్‌రెడ్డి, భాస్కర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

శీత్లా పండుగ



గాంధీనగర్‌లో శీత్లా పండుగలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గాంధీనగర్ గ్రామంలో ఆదివారం గిరిజనులు శీత్లా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుగురు భవాని మాతలు అయిన మేరామా, తుల, మాత్రల్, కంకాళి, హింగ్లా, ద్వాంగర్, సీతా మాతాల ప్రతిమలను సమీపంలోని అటవీ ప్రాంతంలో ప్రతిష్ఠించి పూజలు చేసి అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ సర్పంచ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ ప్రకటించాలి

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం స్థానిక పులాంగ్ చౌరస్తాలో టీపీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పీఆర్‌సీ ప్రకటించి పెండింగ్ డీఏ విడుదల చేయాలని కోరారు. పదోన్నతులు ఇచ్చి బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో సంఘం నాయకులు కృపాల్ సింగ్, రవిచందర్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘ కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: పద్మనగర్‌లోని పద్మశాలి సంఘం తర్ఫ్ నంబర్ -29 కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా నందాల బంగారి రాజు, ప్రధాన కార్యదర్శి మామిడాల దామోదర్, ఉపాధ్యక్షులు క్యాతం సుదర్శన్, ఉపకార్యదర్శి ఇంజమూరి సత్యనారాయణ, కోశాధికారి రాధాకిషన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,200	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	56,425	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	200
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	140	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	100	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	60	90	చామగడ్డ	35	50
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-10.20 బేబి-2023 (తెలుగు)-1.20,4.20 7.30 10.30
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-10.30 సామజవరగమన(తెలుగు)-1.40,7.40 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)- 4.35
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.20 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.25 7.30,10.30 సామజవరగమన(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బేబి(తెలుగు)-11.05 6.10 9.45 మిషిన్ ఇంపాజిబుల్(తెలుగు)-2.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) - 12.00, 3.30, 7.00, 10.30
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.05, 6.55 ఇన్సిడియోస్(ఇంగ్లీష్)-1.30 రంగబలి(తెలుగు)-4.00 నాయకుడు(తెలుగు)-10.20
స్క్రీన్-4	బోగాన్(తెలుగు)-10.05 సామజవరగమన(తెలుగు)-1.05 నాయకుడు(తెలుగు)-4.05 రంగబలి(తెలుగు)- 4.20 భారతీయ ది(తెలుగు)-10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
లలితామహల్	నాయకుడు(తెలుగు)
విజయ్	బేబి